కర్నూలు | నంద్యాల
వార్త
20 ఫిబ్రవరి 2026 శుక్రవారం పేజీలు 4

గడువు తీరిన.. అనధికార నిర్మాణాలపై చర్యలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

నగర పరిధిలోని అక్రమ లేఅవుట్లు, అనాధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ బిపిఎస్‌ల గడువుతీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు. నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని

రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సమర్థవంతంగా అమలుచేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గి తప్పులు చేయరాదన్నారు. ఒత్తిడిలకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిపిఎస్ పథకం గడువు వచ్చేనెల 11తో ముగుస్తుందని 20 వేల అనాధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటి వరకు కేవలం 9 వేల నోటీసులే జారీచేయడం సరైందికాదన్నారు. మిగిలిన 11 వేల నోటీసులను జారీచేయాలని గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో బిపిఎస్-2025 అని స్పష్టంగా గుర్తులు వేయాలని అదేశించారు. నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గుర్తించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛదంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఇంచార్జీ సిటి ప్లానర్ వై వెంకటరమణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టం, వ్యవసాయ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలి

: ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి :

ఆహారాన్ని పండించే రైతుల కష్టాన్ని, వ్యవసాయ ప్రాముఖ్యతను నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...నగరంలోని కృష్ణా నగర్ లో గల సర్వేపల్లి విద్యా నిలయం పాఠశాలలో నిర్వహించిన స్నాప్స్ ఫుడ్ కార్నివాల్ ను ఆయన ప్రారంభించారు... ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించిన ఎంపీ, వాటిని రుచి చూసారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలల్లో ఫుడ్ కార్నివాల్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు పంటలు పండించే రైతుల గురించి, ఆహారం యొక్క విలువను తెలుసుకోవడంతో పాటు వ్యాపార నైపుణ్యాలను పెంపోందించుకుంటారన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, పాఠశాల చైర్మన్ దీక్షిత్, కరస్పాండెంట్ శేషన్న, ప్రిన్సిపల్ అరుణ శ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

ఎన్నాళ్లో..(ఇంచార్జీ) రెవిన్యూ.. పాలన..?

- నందవరం (టూ) ఎమ్మిగనూరు
- రెండు కార్యాలయాలకు ఒకే ఒక్కడు..!
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు
- కలెక్టర్ గారే స్పందించాలి..!

ప్రజలకు అందించే సేవల్లో జవాబుదారీతనం ఉండాలని, ప్రాధాన్యతా రంగాల్లో పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలి. క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలి. పట్టాదారు పాసు పుస్తకాలు, అడంగల్, ఒన్‌బీ వంటి సేవల్లో ఎట్టి పరిస్థితుల్లో జాప్యానికి తావు లేదు. రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ, భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి. భూ సంబంధిత ఫిర్యాదులను మండలాల వారీగా సమీక్షించి, పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరించాలని, వాట్సాప్ మిత్ర ద్వారా అందుతున్న సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతీ మండలంలో ఒక మోడల్ గ్రామాన్ని ఎంపిక చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాలయంలో మాత్రం ఇంచార్జీ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తీరుపై వార్త అందిస్తున్న కథనం.

ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి రెగ్యులర్ తహసీల్దార్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని నెలలుగా రెవెన్యూ కార్యాలయంలో ఇన్చార్జీ అధికారి తోనే నెట్టుకొస్తున్నారు. దీంతో ప్రజలు పెండింగ్ ఫైళ్లు ముందుకు కదలక విసిగి పోతున్నారు. ఎమ్మిగనూరు మండలంలో రెవెన్యూ సమ స్యలు అధికంగా ఉంటు న్నాయి. ప్రధానంగా ఇంటి స్థలాలు, ఆర్జీలు పిజిఆర్ఎస్ సమస్యల వంటి సమస్యలు ఉంటూనే ఉన్నాయి. దానికి తోడు రియల్ఎస్టేట్ వ్యాపారాలు జోరుగా ఉండటంతో భూసమస్యలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. కొన్ని నెలల క్రితం రెవిన్యూ కార్యాలయంలో రెగ్యులర్ తహసీల్దార్ వచ్చినా సక్రమంగా పనిచేయలేక ఫైళ్లు పెండింగ్ లో పెట్టి బదిలీపై వెళ్లి పోయారు. దాంతో నందవరం తహశీల్దార్ కు ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాల యంకు ఇంచార్జీ గా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. దీంతో ఆ అధికారి అటు నందవరం ఇటు ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాలయాల్లో రెవిన్యూ సేవలు పట్ల శ్రద్ధ చూపడంతో మండల ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం సార్

ఎప్పుడు వస్తారో..? ఎప్పుడు వెళ్లతారో..? అంటూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. దీనికి తోడు కార్యాలయంలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగులు సమయానికి రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. కొంతమంది కింది స్థాయి అధికారులు జిల్లా నుంచి ప్రయాణం చేస్తున్నారు. దీంతో అన్ని.. బాధ్యతలు తహశీల్దార్ ఒక్కరే చూసుకోవడం పట్ల కాస్త ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. ఉన్న కొందరు సిబ్బంది విచారణ పేరుతో బయట తిరగాల్సి వస్తోంది. దీంతో ప్రజలు సమస్యలతో వచ్చి అధికారుల కోసం కార్యాలయంలో పడిగాపులు పడాల్సి వస్తోంది. చిన్న పనైనా రోజుల తరబడి కార్యాలయానికి రావాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మిగనూరు కు నందవరం తహశీల్దార్ నే రెగ్యులర్ తహసీల్దార్ గా నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పాత రుసుముల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ కట్టండి..

: రాష్ట్ర మంత్రి టీజీ భరత్..

: వ్యాపారస్తులకు ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం

కర్నూలు హాస్పటల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పాత రుసుముల ప్రకారమే కట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇప్పుడే అమలు చేయవద్దని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాదిలో పాలకవర్గం నగరంలోని ట్రేడ్ లైసెన్స్ రుసుములను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడే అమలు చేయవద్దని మంత్రి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బలవంతంగా వసూలు చేయోద్దని స్పష్టం చేశారు. వ్యాపారస్తులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. వ్యాపారస్తులు పాత ఫీజుల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలన్నారు.

ప్రభుత్వ భూములను అక్రమిస్తే.. చట్ట పరమైన చర్యలు తప్పవు

: ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్.

ఆదోని ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

ఇటీవల పత్రికల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణ పై వచ్చిన ప్రతికూల వార్తల పై స్పందించి మండగిరి రెవెన్యూ గ్రామ పరిధి లోని 586/1 లోని 0.99 విస్తీర్ణము ను క్షేత్ర స్థాయి లో సబ్ కలెక్టర్ స్థానిక ఉప తహశీల్దారు తో కలసి తనిఖీ చేశారు. ప్రభుత్వ భూములలో ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు అని , ఆక్రమణలకు గురి అయిన భూములకు ఎటువంటి అనుమతులు లేవని కానీ ఈ విధంగా ఆక్రమణలకు పాల్పడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారిపై చర్యలు తప్పవు అని తెలియజేశారు. క్షేత్ర స్థాయి లో ఉన్న భూమి అంత కూడా ప్రభుత్వ భూమి అని తెలియజేశారు. అన్ని రికార్డులు పరిశీలించిన తరువాత నే ప్రభుత్వ భూమి కావున ప్రైవేటు వ్యక్తులు చేపట్టిన అన్ని పనులు నిలిపి వేయాలని , ఎటువంటి పనులు చెయ్యరాదు అని , ప్రభుత్వ భూమి హద్దులు కూడా నిర్ధారించడమైనది అని తెలియజేశారు. ఎవ్వరు కూడా ఎటువంటి పనులు చేయకుండా ఆదేశాలు జారీ చేశాము అని , భవిషత్తు అవసరాల దృష్ట్యా ప్రభుత్వ భూములకి రక్షణ అవసరం అని అవిదంగా కూడా చర్యలు చేపడతామని తెలియజేశారు. భవిష్యత్తులో ఈలాంటి వాటికి తావు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్ గా నామకరణం

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

హిందూ సామ్రాట్ సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు టి.జి. వెంకటేష్ హాజరై ప్రత్యేక ప్రసంగం చేశారు. భూమి పూజ కార్యక్రమం అనంతరం టి.జి. వెంకటేష్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో మహోన్నత స్థానాన్ని సంపాదించుకున్న మహా యోధుడని, ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని, సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోడుమూరు రోడ్డులోని ఉల్చాల క్రాస్ రోడ్డులో ఉన్న వై జంక్షన్‌ను శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్" గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ శివాజీ మహారాజ్ పేరు పెట్టడం ద్వారా ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఏర్పడుతుందని తెలిపారు. సనాతన హిందూ సైనికుల సహకారంతో కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు. నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ట పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉగాది నాటికి.. ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేయాలి

- నిర్మాణ పనుల్లో వేగం పెంచండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః

జిల్లాలో నిర్ధేశించిన గృహనిరా ్మణాలు ఉగాది నాటికి పూర్తి చేసేలా కార్యచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి హౌసింగ్ అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి విడియో కాన్ఫరెన్స హాల్ నుండి మున్సిపల్ కమిషనర్లు, డిఎల్డీఓలు, ఎంపీడిఓలు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె పురోగతిని సమీక్షించారు. ఈ సందర ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోఉగాది నాటికి 10,178 గృహాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లక్ష్యసాధనలో భాగంగా వారపు లక్ష్యాలను నిర్ధేంచుకొని సమయానికి పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 374 గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. బెస్‌మెంట్, లెంటల్, రూప్‌లెవెల్స్‌లో ఉన్న గృహాలు ఉగాది నాటికి పూర్తిచేయాలన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన, అర్బన్2.0 కింద మంజూరైన 2,348 గృహాల్లో 584 గృహాలకు గ్రౌండింగ్ పూర్తిఅయిందని మిగిలిన 1630 గృహాలకు ఫిబ్రవరి నెలాఖరులోగా 100 శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలన్నారు. చెంచుకాలనీల్లో పిఎం జన్మన్ కింద మంజూరైన 556 గృహాల్లో 302 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన వాటికి కూడ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన 26,609 యూనిట్‌లలో 12,616 పూర్తికాగ బెస్‌మెంట్‌స్థాయిలో ఉన్న 3,409 యూనిట్‌లను వేగవంతం చేయాలన్నారు. ఇంకా ప్రారంభం కానీ 8679 యూనిట్‌లకు గ్రౌండింగ్ చేపట్టి మార్చి 31లోగ పూర్తిచేయాలని అదేశించారు. పేదల గృహానిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకొని సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

బండ లాగుడు పోటీలను.. ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల

డోన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

పట్టణంలో ఉన్నటువంటి మాలిక్ బాబా దేవస్థానం నందు గురువారం బండలాగుడు పోటీలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ నిర్వాహకులు మాలిక్ బాబా గుడి అభివృద్ధి బాటకు ప్రతి ఒక్కరు కృషి చేస్తుండడం అదేవిధంగా ప్రతి సంవత్సరం బండలాగుడు పోటీలు మరియు వివిధ సాంస్క ృత కార్యక్రమాలు చేపట్టడం ప్రజలను ఆకర్షించే విధంగా చేయడం సంతోషకరమన్నారు బండలాగుడు పోటీలు వివిధ దాతల ద్వారా 50,000 30,000 20,000 10000 5000 ప్రైజ్ మనీ

చేపట్టి రైతులను ఆకర్షించే చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష ఎస్సై శరత్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు చంద్ర పల్లి లక్ష్మీనారాయణ యాదవ్ శ్రీనివాసులు యాదవ్ ఆలయ నిర్వహకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

సంగమేశ్వరంలో కృష్ణా జలాలు తగ్గుముఖం

కొత్తపల్లె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

సప్తనదులు సంగమేశ్వరంలో కృష్ణాజలాలు తగ్గుముఖం పట్టడంతో గురువారం సంగమేశ్వర గర్భాలయ శిఖర పైభాగం కొంత బయటపడింది. గత సంవత్సరం జూన్ 27న శ్రీశైల జాలశయ నీటిమట్టం 865.10 అడుగులకు చేరడంతో సంగమేశ్వర గర్భాలయం పూర్తిగా జలాధివాసమయింది. క్రమంగా శ్రీశైల జలాశయం నీటిమట్టం తగ్గుతూ గురువారం సాయంత్రానికి 866 అడుగులకు చేరింది. దాంతో సంగమేశర్వ గర్భాలయపైభాగం కొంత బయటపడింది. ఆంధ్ర, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కృష్ణాజలాలు దిగువకు నీరు విడుదల చేయడం శ్రీశైల జలాశయ నీటిమట్టం తగ్గుతుంది. ఈనెల 23 సోమవారం ఆలయ శిఖరానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.

నీటిపారుదల శాఖ స్థల వివాదంలో నిజమెంత..?

: రెండేళ్లుగా స్థలం ఎవరిదో తెలుసుకోలేని పరిస్థితుల్లో కెసి కెనాల్ అధికారులు

: అక్రమంగా చర్చి నిర్మిస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన జూపాడుబంగ్లా బస్టాండ్ సమీపంలో శిద్దేశ్వరం కాలనీకి చెందిన దళితులు రెండేళ ్ళగా చర్చి నిర్మాణం పనులు చేపట్టారు. చర్చి నిర్మాణం ప్రారంభంలోనే కెసి కెనాల్ అధికారులు తమ స్థలంలో అక్రమంగా చర్చి నిర్మిస్తున్నారని పనులను అడ్డుకున్నారు. అయితే కెసి కెనాల్ స్థలాన్ని సర్వే చేయించి సరిహద్దులు ఏర్పాటు చేయడంలో కెసి అధికారులు విఫలమైయారని ఆరోపణలు ఉన్నాయి. చర్చికి స ంబందించి ఫిలర్లు మీటరు ఎత్తుకు పైగా పూర్తి చేసి, బెస్‌మట్టం కట్టేందుకు కోసం రాళ్లు తోలడంతో మరోమారు స్థల వివాదం తెరపైకి వచ్చింది. చర్చి నిర్మిస్తున్న స్థలం కెసి కెనాల్ అధికారులు నర్సరి కోసం గతంలో

అటవీశాఖ అధికారులకు అప్పగించడం జరిగిందని, తమ స్థలంలో దళితులు అక్రమంగా చర్చి నిర్మిస్తున్నారని, పనులను నిలుపుదల చేయాలని చర్చి నిర్వాహకులపై స్థానిక పోలీసుస్టేషన్లో కెసి కెనాల్ ఏఈ శ్రీనివాసులు గురువారం ఎస్ఐ మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కిరణ్, కెసి కెనాల్ ఏఈ,సిబ్బంది పోలీసులతో కలిసి చర్చి నిర్మాణం పనులను పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబరు 700ఎ లో 8 సెంట్ల స్థలం డి శ్రీరాములకు చెందినదిగా,సర్వే నెంబరు 700 బి 2.25 ఎకరాలు భూమిలో ప్రభుత్వ కార్యాయాలయలుగా, సర్వే నెంబరు 700 సి 5.16 ఎకరాలు మిగులు భూమిగా నమోదైంది. అదే విధంగా సర్వే నెంబరు 700 డి లో పోరంబోకు, నివాస స్థలాలుగా అడంగల్‌లో రెవెన్యూ అధికారులు నమోదు చేయడం జరిగింది. అయితే చర్చి నిర్మిస్తున్న స్థలం ప్రభుత్వ కార్యాయలకు కేటాయించిన సర్వే నెంబరు 700బిలో వుందా, లేదా సర్వే నెంబరు 700 డిలో వుందా అనేది నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టత లేదు. రెండేళ్లుగా చర్చి నిర్మాణం పనులు జరుగుతున్నప్పటికి స్థలం ఎవ్వదనే విషయం తెలుసుకోవడంలో కెసి కెనాల్ అధికారులు విఫలమైయారు. అయితే ఇటీవల రెవెన్యూ అధికారులు రీసర్వే నిర్వహించారు. సర్వే నెంబరు 700 డి గ్రామ కంఠంగా రీసర్వేలో నమోదు చేయడం జరిగింది.

● వివరాలు 2లో

నందిపాడు గ్రామంలో ఇద్దరికి జైలు శిక్ష

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు గ్రామానికి చెందిన మజ్జిగ నారాయణరెడ్డి కుమారుడు లక్ష్మీనారాయణరెడ్డికి ఒక సంవత్సరం జైలుశిక్ష, రూ.5 వేలు జరిమాన మరియు ఇదే గ్రామానికి చెందిన స్వామిదాసు కుమారుడు ఓబులేసుకు ఒక సంవత్సరం జైలు శిక్షతో రూ.5 వేలు జరిమాన బనగానపల్లె జూడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్‌క్లాస్ ఎంఎస్ ప్రతిమ శిక్ష విధించారు. వివరాల్లోకి వెళ్తితో 2010-11లో చీటింగ్ కేసు నమోదు అయినందున వడ్ల రామ మునయ్య ఇచ్చిన ఫీర్యాదు మేరకు వీరికి శిక్ష విధించినట్లు కొలిమిగు ండ్ల పోలీసులు తెలిపారు.

పోలీసు శాఖలో.. హోంగార్డ్స్ ఒక భాగం

పత్తికొండ,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

పోలీసు శాఖలో హోంగార్డ్స్ ఒక భాగమని క్రమ శిక్షణ కలిగి ప్రజలతో సేవాగుణం కలిగి ఉండాలని రాయలసీ రేంజ్ సదరన్ కమాండెంట్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం పత్తికొండ సబ్ డివిజన్, ఆదోని సబ్ డివిజన్ హోంగార్డ్స్ అందరికి వార్షిక తనిఖీలో భాగంగా గోపాల్ ప్లాజా వద్ద పెరేడ్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతు హోంగార్డ్స్ కి సంభంధించిన వెల్ఫేర్ స్కీమ్స్ గురించి వివరించారు. విధులను అంకిత భావంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డియస్పీ ప్రసాద్ పాల్గొన్నారు.

మామిడి రైతులు సబ్సిడీ కవర్లను సద్వినియం చేసుకోండి

: సేంద్రియ పద్ధతిలో మామిడి రైతులకు అధిక దిగుబడులు : ఉద్యాన శాఖ సబ్సిడీలను రైతులు సద్వినియం చేసుకోవడంలో ముందుండాలి : ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని కే. చంద

ఆత్మకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మామిడి సాగులో నాణ్యమైన పండ్ల ఉత్పత్తికి, వాటిని పురుగులు, తెగుళ్ల నుండి రక్షించడానికి రైతులు మామిడి కాయలకు కవర్లు (ఫ్రూట్ కవర్లు/మామిడి కవర్లు) వాడాలని ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని కే.చందన తెలిపారు గురువారం ఆత్మకూరు ప్రాంతంలో మామిడి సాగు చేసిన రైతుల పంట పొలాలను సందర్శించి సబ్సిడీలో ఇస్తున్న మామిడి కవర్లను కాయలకు అందించారు మామిడి రైతులు సేంద్రీయ పద్ధతిలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఉద్యాన శాఖ అధికారిని మాట్లాడుతూ మామిడి రైతులు ఆధునిక పద్ధతి వల్ల పండ్లకు ఎటువంటి రసాయనిక మందులు పిచికారీ చేయనక్కర్లేదు. వాటి ఫలితంగా సేంద్రియ పద్ధతిలో పండ్లు పండడమే కాకుండా, మార్కెట్లో మంచి ధర లభిస్తుంది అని అన్నారు మామిడి కాయలకు కవర్లు వాడటం వల్ల ప్రయోజనాలు పండ్లపై ఎటువంటి పురుగుమందు అవశేషాలు ఉండవు పక్షులు, క్రిమి కీటకాలు, తెగుళ్ల నుండి రక్షణ కలుగుతుంది. పండు ఎండ తీవ్రతకు కాలిపోకుండా నిరోధించబడుతుంది తెలియజేశారు. పండుకు ఏకరీతి రంగు, మెరుపు వస్తుంది. వస్తుందని ఆ పండ్లు మార్కెట్లో కవర్లు తొడిగిన నాణ్యమైన పండ్లకు డిమాండ్, అధిక ధర లభిస్తాయి. అని తెలియజేశారు.

కవర్లు వాడే విధానం: కాయ చిన్నగా ఉన్నప్పుడే (నిమ్మకాయ సైజు రాగానే) కవర్ ను కాయకు తొడిగించి, తొడిమ భాగాన్ని జాగ్రత్తగా మూసివేయాలి. కాయ పెరిగే కొద్దీ దానికి రక్షణ కవచంలా ఈ కవర్ పనిచేస్తుంది. పండు పండిన తర్వాత (రంగు మారినప్పుడు) కవర్ తీసేసి సేకరించవచ్చు. రసాయన మందుల వాడకాన్ని తగ్గించి, పర్యావరణానికి హాని లేకుండా నాణ్యమైన పండ్లను పండించడానికి ఈ మామిడి కవర్ల పద్ధతిని అవలంబించాలని సూచించారు. మామిడి

కవర్లు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ అందిస్తున్నారని, కవర్లు కావలిసిన రైతులు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఉద్యానశాఖ కార్యాలయం నందు పొందవచ్చని తెలిపారు. రైతులకు హెక్టారుకు శ్రీ. 15,000/ రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

నీటిపారుదల శాఖ స్థల వివాదంలో నిజమెంత..?

(మొదటి పేజీ తరువాయి) : వివాదస్పద స్థలంలో నిజమెంతా అనేది నిగ్గుతెల్చాల్సిన భాద్యత రెవెన్యూ అధికారుల పై వుంది. నర్సరీ కోసం కేటాయించిన స్థలానికి సంబందించి ఇటు నీటిపారుదల శాఖలో, అటు అటవీశాఖలో ఎలాంటి రికార్డులు లేవని అధికారులే తెలియజేయడం కొసమెరుపు. నీటిపారుదల శాఖకు కేటాయించిన స్థలానికి కొలతలు వేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని కెసి కెనాల్ ఏఈ శ్రీనివాసులు తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విలేకర్లతో మాట్లాడుతూ నీటి పారుదల శాఖకు చెందిన స్థలాన్ని కొలతలు వేయడం జరుగుతుందని, ఆక్రమణకు గురైన స్థలం ఎవ్వరికి చెందిందనే విషయం నిర్ధాణకు వచ్చిన తరువాత తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ డిస్ట్రీబ్యూటరి చైర్మెన్ పరమేశ్వరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి సెల్ ఫోన్ రికవరీ..

: నేరాలను నియంత్రించడమే పోలీస్ శాఖ లక్ష్యం : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ నందు నివాసం ఉంటున్న ఎం ప్రదీప్ కుమార్ అతని కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 15వ తేదీన పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు గల నంద్యాల బస్ పాయింట్ వద్ద వారి సెల్ ఫోన్ పడిపోవడంతో పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన సీఐ సీసీ కెమెరాల ఆధారంగా సెల్ ఫోను రికవరీ చేశారు. అనంతరం సెల్ఫోన్ యజమానిని పోలీస్ స్టేషన్ పిలిపించి అదే సెల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రజలు తమ వ్యక్తిగత వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఇంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు.

మార్చి లోపు ఇళ్లు పూర్తి చేసుకోవాలి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్., కర్నూలు ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ. చిరంజీవి, డీఈఈ హౌసింగ్ ఎ.ఎల్. ప్రభాకర్, ఏఈ హౌసింగ్ సిబ్బందితో కలిసి కల్లూరు మండలం లోని దొడ్డిపాడు మరియు కొంగనపాడు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశమై, ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా మార్చి 2026 నాటికి పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు అధికారులు తెలిపారు. అదనంగా బీసీ, ఎస్సీ, మైనారిటీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం కింద రూ.50,000/ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75,000/ వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి లబ్ధిదారు తమ గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అధికారులు తెలిపారు.

కర్నూల్ వైద్య కళాశాలకు గ్రాస్ కటింగ్ మిషన్ వితరణ

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : కర్నూల్ మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నిర్వహణకు అత్యంత అవసరమైన రూ.85,000 విలువైన గ్రాస్ కటింగ్ మిషన్‌ను మెడికల్ కాలేజీ పూర్వ వైద్య విద్యార్థుల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. మోహన్ రెడ్డి, డా. రాజయ్య, డా. శారద కలిసి వితరణ చేశారు. కాలేజీ గ్రౌండ్ సంరక్షణకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్, ఫ్యాకల్టీ, స్పోర్ట్స్ కమిటీ వైద్యులు ముందుకు రావడం అభినందనీయమని ఏడిఎంఈ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు, పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్ సభ్యులు డా. రవి కళాధర్ రెడ్డి, డా. రజనీకాంత్, డా. జానకిరామ్, డా. తిలక్ మహేష్, కాలేజీ స్పోర్ట్స్ కమిటీ వైస్ చైర్మన్ డా. విద్యాసాగర్, సభ్యులు డా. ప్రవీణ, డా. విజయ్ శంకర్, డా. మహేశ్వర్ రెడ్డి తో పాటు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర సందర్భంగా పారిశుద్ధ్య పనులు..!

పెద్దకడబూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తలి : మండల పరిధిలో చిన్న తుంబలం మజార గ్రామమైన బాపురం లో వెలసిన శ్రీ గంగాభవాని దేవి రథోత్సవ వేడుకలు ఈనెల 22న జరుగుతున్న సందర్భంగా చిన్న తుంబలం గ్రామంలో సర్పంచ్ బసమ్మ టిడిపి నాయకులు వీరేశ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దిబ్బలను జెసిబి లతో తొలగించారు డ్రైనేజీలలో నిండిన చెత్తను తీయించారు అలాగే బాపురంలో కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ సెక్రెటరీ దస్తగిరి ఉప సర్పంచ్ మహేష్ టిడిపి నాయకులు చాకలి నారాయణ మాల శివ పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణంలో 396వ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవాలు ఘనంగా 396వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ మరియు వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో పట్టణ ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శోభాయాత్ర ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పట్టణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ ఉరుకుందు, గురురాజారావ్ లు ప్రసంగిస్తూ, శివాజీ మహారాజ్ గారి వీరత్వం, ధైర్యం, స్వాభిమానం, ధర్మరక్షణ సంకల్పం గురించి వివరించారు. శివాజీ మహారాజ్ కేవలం యోధుడు మాత్రమే కాకుండా, ప్రజల గౌరవాన్ని కాపాడిన ఆదర్శ పరిపాలకుడని పేర్కొన్నారు. యువతకు ప్రత్యేక పిలుపునిస్తూ, చెడు వ్యసనాలకు లోనుకాకుండా, శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఎదగాలని, దేశ చట్టాలను గౌరవించాలని సూచించారు. సమాజాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. హిందూ దేవాలయ ఆస్తుల రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అన్ని మతాలను సమానంగా చూడాలని రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ, ఏ మతాన్నీ చులకనగా చూడరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ పరిపాలన నైపుణ్యం, ధైర్యసాహసాలు, దేశభక్తి గురించి ప్రసంగించి యువతను ఉత్తేజపరిచారు. శోభాయాత్రలో వి.హెచ్.పి. హిందూ సంఘాల నాయకులు నరహరి యాదవ్, కామర్తి నాగేశప్ప, మాజీ కౌన్సిలర్ మధుబాబు, తోగట నరసింహులు, ఏనుగుబాల సత్యనారాయణ రెడ్డి, ఉపేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణ ప్రజలు పెద్దఎత్తున హాజరై శోభాయాత్రను జయప్రదం చేశారు.

బాపురంలో ఎద్దుల బండలాగుడు పోటీలు..

: ఐదు స్థానాల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు..

పెద్దకడబూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మండల పరిధిలో బాపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగాభవాని దేవి రథోత్సవ వేడుకల సందర్భంగా గ్రామంలో డివిజన స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు సిపిఎం హనుమంతు బాపురం హనుమంతు రెడ్డి ఎల్లప్ప లు గురువారం విలేకరులు తెలిపారు పోటీలో గెలుపొందిన ఎద్దుల యాజమాన్యానికి మొదటి బహుమతి కింద 25 వేలు, రెండో బహుమతి 20 వేలు, మూడో బహుమతి 15 వేలు నాలుగో బహుమతి 10 వేలు ఐదవ బహుమతి 5 వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఈ బహుమతులు గుడి కమిటీ, మరియు దాతల సహకారంతో అందించడం జరుగుతుందని చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఎద్దుల యాజమాన్యులు పోటీలో పాల్గొనేవారు ఈనెల 21 లోపు కింద తెలిపిన నెంబర్లకు 9963541907, 998979 057 నమోదు చేసుకోగలరు పూర్తి వివరాలకు నిర్వాహకులను సంప్రదించగలరని వారు తెలిపారు ఎద్దుల పోటీలు 23వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని గంట ముందే ఎద్దులతో పోటీల ప్రదేశానికి హాజరు కావాలన్నారు.

వివేకానంద ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : చత్రపతి శివాజీ 390 వ జయంతి సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని జూనియర్ కళాశాల ఎదురుగా వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్వచ్ఛంద సేవా నిర్వాహకులు తిరుమల మాట్లాడుతూ చత్రపతి శివాజీ సేవలను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని దేశ ప్రజల గౌరవాన్ని కాపాడుతూ తన ఔన్నత్యాన్ని చాటుతూ ఆదర్శ పాలకుడుగా ఎదిగారన్నారు. అదేవిధంగా శిబిరానికి యువత ముందుకు వచ్చి దాదాపుగా 80 మంది స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు కూడా రక్తదానాన్ని ఇవ్వడం ప్రత్యేక విశేషం అన్నారు. షాన్, గోపి, అనిల్, దొరబాబు, క్రిష్ణ,బిపిన్, మిల్ట్రీ కాలనీ సూరి, నాగార్జున, కృష్ణ, పులా, రఘు తదితర టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

గత వైసీపీ పాలనలో బ్రహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు

కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః గత వైసీపీ పాలనలో బ్రహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొన్నారు. కర్నూలు నగరంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.353 కోట్లు మంజూరు చేసిందన్నారు. బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌పై వాస్తవాలు తెలుసుకోకుండా దేవదాయశాఖ మాజీ సలహాదారుడు జ్వాలాపురపు శ్రీకాంత్ విమర్శలను ఖండించారు. బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా బుచ్చి రాంప్రసాద్ బాధ్యతలు చేపట్టిన తరువాత బ్రహ్మణ జాతి సమైక్యతతో పాటు వారి అభివృద్ధికి కృషిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రహ్మణ సంక్షేమానికి విశేష కృషిచేస్తున్నారని ప్రశంసించారు. సమావేశంలో బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు ఎం కి నాగరాజు దేశాయ్, కృష్ణమూర్తి, వసంతకుమార్, పద్మనాభరావు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తే.. ఉజ్వల భవిష్యత్తు..!

కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః యువతరం ఒత్తిడిని జయిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, క్లస్టర్ యూనివర్శిటి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పదిరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ప్రారంభ కార్యక్రమం గురువారం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షులుగా డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధిస్తారని ఈవిషయం గుర్తించుకొని క్రమశిక్షణతో ముందుకు నడవాలన్నారు. ధ్యానం చేయడం ద్వారా మనిషి మహోన్నత స్థితికి చేరుకుంటాడనంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలుగు అధ్యాపకురాలు డా.ఎం ఫమిదాబేగం మాట్లాడుతూ మెడిటేషన్ చేయడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ రీజినల్ కో ఆర్డినేటర్ రామాంజనేయులు మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా అలోచనలు అదుపులో ఉంటాయి. అనవసరంగా ఎకు 2వ అలోచించడం ద్వారా గుండెసంబంధిత వ్యాధులు వస్తాయని ధాన్యం చేస్తే ఆ సమస్యలు రాకుండా చూసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమాన్ని 1945 నుంచి రామచంద్ర మిషన్ కొనసాగిస్తున్నారని తెలిపారు. 2018 నుంచి హార్ట్‌ఫుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కొనసాగిస్తుందన్నారు. ఈక్యాక్రమంలో అధ్యాపకులు డా.ఎల్లా కృష్ణ, డా.సవితా దేవి, పార్వతి, శివరామిరెడ్డి, పద్మ, శ్రీదేవి, భారతి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు న్యాయం చేయాలి

కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః సాంప్రదాయ మత్స్యకారులకు రాజ్యసభ మరియు ఎమ్మెల్సీలు కేటాయించి కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం చేయాలని జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు అన్నారు. గురువారం నగరంలోని బీసి భవన్ నందు ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సాంప్రదాయ మత్స్యకారులు దాదాపు 30 లక్షల ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని ఇంత వరకు ఏ పార్టీ కూడ చట్టసభల్లో అనుకున్నస్థాయిలో అవకాశాలు కల్పించలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులకు రాజకీయ గుర్తింపునిస్తు బెస్త కార్పొరేషన్‌తో పాటు నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ముగ్గురికి, ఎమ్మెల్సీలు నాలుగు, రాజ్యసభలో ఒకరికి, మంత్రిగా ఒకరికి, మూడు ఎమ్మెల్సీలు, వివిధ నామినెటెడ్ పోస్టులు కేటాయించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వైసీపీ పార్టీ ఇచ్చినస్థాయిలో కూడ ఏ పదవులు కాటాయించలేదని సాంప్రదాయ మత్స్యకారులు చర్చించుకుంటున్నారు. ఈకార్యక్రమంలో ఉల్లిందకొండ శ్రీనివాసులు, కన్నా, నందకిశోర్, తిరుపాలు, కమల, కళావతి, భాస్కర్, వెంకటేష్, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

పోతుగల్లులో వైభవంగా ఉరుసు ఉత్సవాలు

క్రిష్ణగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మండల పరిదిలోని పోతుగల్లు గ్రామంలో హిమాంఖాసీం ఉరుసు ఉత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం రోజు ఉత్సవాల్లో భాగంగా కీస్తీ ఉత్సవాలు ప్రారంభము అయినాయి. సాయాంత్రం 4గంటలకు ఎద్దుల బండిపైన కీస్తీని ఉంచి గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ ఉత్సవాలకు గ్రామస్తులు బారీ ఎత్తున తరలి వచ్చివిజయ వంతం చేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ నెల 23 నుంచి అంగన్‌వాడీల దీక్షలు

వెల్దుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఈనెల23 నుంచి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఏపి అంగన్‌వాడీవర్కర్లు,హెల్పర్లు దీక్షలు చేస్తున్నామని ఏపి అంగన్‌వాడీవర్కర్లు,హెల్పర్ల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత అన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని ఐసిడిఎస్ పిడిని ఆమె ఏఐటియుసి, ఐటియు,ఐటిఎఫ్ జిల్లా నాయకులతో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు దాటిన తమ సమస్యలు పరిష్కరించలేదన్నారు. నాడు మాకు ఇచ్చిన హమీలను నెరవూర్చలేదన్నారు. జీతాలు పెంచేందుకు, ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ 23 నుంచి 27వరకు సిడిపిఓ కార్యాలయాల ముందు రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. 27న ఛలోకలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీలంతా హాజరై జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు చౌడేశ్వరి, మునెప్ప, రాధాక్రిష్ణ, నాగేష్, విజయ్, రఫి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలి

: ఎంఇఓ-1 ఇందిర - మల్లెపల్లి పాఠశాల ఆకస్మిక తనిఖీ

వెల్దుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని ఎంఇఓ-1 ఇందిర అన్నారు. మండలంలోని మల్లెపల్లి ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వర్క్‌ను పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్నభోజనాన్ని ఆమె తనిఖీ చేసి రుచి చూశారు. విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ మీ ఉపాధ్యాయులు మీకు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వంటలు బాగున్నాయా అని తెలుసుకున్నారు.

కొత్త అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో ఇంజనీర్ మృతి

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః మండల పరిధిలోని పెట్నికోట గ్రామ పరిధిలో గల కొత్త అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో గత బుధవారం మధ్యాహ్నసమయంలో ఫ్యాక్టరీలో చీఫ్ ఇంజనీరింగ్‌గా పనిచేస్తున్న గజానంద శర్మ (62) అనే వ్యక్తి ఫ్యాక్టరీలోని బాత్‌రూంలో రక్తవాంతులు చేసుకోను చుండగా సహచర సిబ్బంది చూసి తాడిపత్రి ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యలో చనిపోయినట్లు మృతుని కుమారుడు తరుణ శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు చేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు. వీరు రాజస్థాన్‌కు చెందిన లక్ష్మీనారాయణ శర్మ కుమారుడికి గుర్తించారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చాగలమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః చాగలమర్రి పట్టణంలోని న్యూబిల్డింగ్స్ కాలనీ నందు టీడీపీ నాల్గవ ఎంపీటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించార. శివాజీ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళ్లు అర్పించి హిందూ సామ్రాజ్యస్థాపనకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు హిందు ధర్మానికి పాటుపడాలన్నారు. టీడీపీ నాయకులు కామిశెట్టి రమేష్, జట్టి బాలుడు,జట్టి సుధాకర్, జట్టి కుమార్, జట్టి సాయి, జట్టి సురేష్, నరసింహా, నాగిరెడ్డి, చంద్ర ఒబుల్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, నాగరాజు నాయక్, శంకర్‌నాయక్, హరి పాల్గొన్నారు.

ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు

బండిఆత్మకూరు. ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః ఈనెల 14 నుండి 18 వరుకు ఐదు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. ఈమేరకు ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఆలయ అధికారి నాగప్రసాద్‌లు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగిన శివరాత్ర బ్రహ్మోత్సవాలకు సహరించిన ప్రతిశాఖ అధికారులకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. మండల తహశీల్దార్ పద్మావతి, మండల అభివృద్ధి అధికారి గాయంత్రి, సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్, విద్యుత్‌శాఖాధికారి కంబగిరిలతో పాటు సహకరించిన ప్రతి అధికారికి కూడ శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తి అయ్యేవిధంగా సహకరించినందుకు చాల సంతోషం అన్నారు. అంతేకాకుండా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రైతు సంబరాలు కూడ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా స్వామివార్ల దర్శనం లభించేవిధంగా ఏర్పాటుచేసినటువంటి అధికారులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

క్యాంటం కంప్యూటరింగ్‌లో సిమ్యూలేషన్స్‌పై అవగాహన

కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః రాయలసీమ మరియు క్లస్టర్ యూనివర్శిటిల సంయుక్త ఆధ్వర్యంలో క్యాంటం టెక్నాలజీపై రాయలసీమ యూనివర్శిటి స

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధికి విశేషకృషి

– రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్

కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సరకాలంలో రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధికి విశేష కృషిచేస్తున్నట్లు వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు తెలిపారు. వీసీగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా వీసీ కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన సభలో ఆయన వర్శిటి వర్గాలు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. వర్శిటిలో అందరిని సన్నయం చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాయలసీమ యూనివర్శిటిని అన్నిరంగాల్లో ప్రగతిపథంలో నడుపుతున్న వీసీ ఆచార్య బసవరావుకు వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టి కే నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. వర్శిటి రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ ఆచార్య బసవరావు మార్గదర్శకత్వంలో గత సంవత్సరకాలంలో వర్శిటి పురోగమించిన విధానాన్ని వివరించారు. వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఏఏసీ, ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లు సాధించేదిశగా వర్శిటి అధికారులు చేపడుతున్న చర్యలకు అందరు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఆచార్య బసవరావు అందరిని కలుపుకు పోతూ వర్శిటి పురోగతికి ఎనలేని కృషిచేస్తున్నారని వర్శిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందరానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఆచార్య సివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వర్శిటి పురోగతికి వీసీకి అందరు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. వర్శిటి పురోభివృద్ధి రాబోయే రెండేళ్లు కూడ కొనసాగాల్సిన అవసరం ఉందని ఆచార్య ఆర్ భవత్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా వర్శిటి వర్గాలు ఆచార్య బసవరావును భారీమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమం లో వర్శిటి వివిధ విభాగాల ఆచార్యలు డా.ఎం శ్యామలా సరోజిని, డా.ఎస్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ అండర్-17 పోటీల్లో విద్యార్థి ప్రతిభ

హొళగుంద, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మంత్రిసాని సూర్యప్రకాష్ జిల్లా స్థాయి చెస్ అండర్-17 పోటీల్లో విజయం సాధించాడని హెచ్ఎం పి.కబీర్‌సాబ్ తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 21, 22వ తేదీల్లో తిరుపతిలో జరిగే స్టేట్ లెవెల్ చెస్ పోటీల్లో విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి క్రీడల్లో రాణించేలా కృషి చేసిన పీడీ, ఉపాధ్యాయులను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మంత్రాలయం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; మండలంలోని సింగరాజనహళ్లి గ్రామానికి చెందిన వలస కూలీ మృతిచెందడంతో వారి కుటుంబానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆర్థిక సాయం చేశారు. వివరాల మేరకు..... గ్రామానికి చెందిన బారికి కేశవ అనే వ్యక్తి తన కుటుంబ పోషణ నిమిత్తం పని చేసేందుకు తెలంగాణ రాష్ట్రం గద్వాలకు వెళ్లాడు. అయితే అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్‌ను ఆదేశించారు. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులకు సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి చేతులమీదుగా రూ.10 వేలు నగదును అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నాగలాపురం సర్పంచ్ హనుమంతరెడ్డి, కృష్ణారెడ్డి, విశ్వనాథ్, బోయ విశ్వనాథ్, డీలర్ వీరేష్, అంజినయ్య పాల్గొన్నారు.

పప్పుశనగల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ ప్రారంభం

మద్దికెర, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; మద్దికెర మండలవ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో గురువారం నుంచి పప్పుశనగల కొనుగోలు రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రవి తెలిపారు. క్వింటాకు రూ.5875 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతుకు రెండు వారాల్లోపు నగదు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. దళారులను నమ్మి మోసపోవొద్దని రైతులకు సూచించారు.

వీదుల్లోకి మురుగునీరు రాకుండా ఉండేందుకు చర్యలు

గోనెగండ్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

గోనెగండ్లలో నాయిబ్రహ్మణ కాలనీలో డ్రైనేజిలేని కారణంగా ఇండ్ల నుంచి మురుగునీరు వీదుల్లోకి రాకుండా ఉండేందుకు గాను చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో మణిమంజరి అన్నారు. ఈసందర్భంగా గరువారం ఎంపీడీవో మణిమంజరి,డీప్యూటీ ఎంపీడీవో ఆనంతశయన,మేజర్ గ్రామ సర్పంచ్ హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌లు మాట్లాడుతూ నాయిబ్రహ్మణ కాలనీలో గత కొన్నెళ్లుగా డ్రైనేజి లేని కారణంగా ఇండ్ల నుంచి వచ్చే మురుగురనీరు వల్ల వీదిలో వేసిన బీటీ రోడ్డు సైతం దెబ్బతిని గుంతలు గుంతలుగా మారిపోయిందన్నారు.ఈ రోడ్డు వెంట గంజహళ్లి,బైలుప్పల,అగ్రహారం,పత్తికొండ,తెర్నెకల్లు,ఆదోని పట్టణాలకు ప్రయాణికులు వెలుతుంటారు.గుంతలు పడటం కారణంగా వాహన దారులకు ఇబ్బందిగా మారిందన్నారు.ఈ సమస్యను గుర్తించి నాయిబ్రహ్మణ కాలనీలో ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు వల్లనే ఈ సమస్య రావడంతో కాలనీలో ప్రతి ఇంటి దగ్గర మరుగునీరు ఆరుబయట రాకుండా ఉండేందుకు గాను పంచాయతీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

26న శ్రీశ్రీశ్రీ సీతారామ, లక్ష్మణస్వామి, ఆంజనేయ, వినాయకస్వామి ప్రతిష్ట

దేవనకొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; మండలంలోని కరివేముల గ్రామంలో ఈనెల 26వ తేదీన శ్రీశ్రీశ్రీ సీతారామ, లక్ష్మణస్వామి, ఆంజనేయ, వినాయకస్వామి ప్రతిష్ట చేపడుతున్నట్లు గ్రామపెద్దలు, గ్రామస్తులు గురువారం తెలిపారు. 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఫాల్గున మాస శుద్ధ ద్వాదశి వరకు శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్టా మహోత్సవాలు జరుగుతాయన్నారు. 26న గణపతిపూజ, పుణ్యహవాచన, స్వస్తివాచకం, రుత్విక్‌కరణం, యాగశాల ప్రవేశం, మంటప ఆరాధ, నవగ్రహ పూజ తదితర పూజలు చేపడతామన్నారు. 27న యంత్ర విగ్రహ అభిషేకం, మూలమూర్తి దీక్షా హోమం, హోమాలు, 28న ప్రాత:కాలపూజ, దీక్ష హోమం, యంత్ర విగ్రహ ప్రతిష్ట, బ్రహ్మముహూర్తం తెల్లవారుజామున 5;15 గంటలకు కక్షజ్లావ, నేత్రన్మోలీనం, ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు ఏసినట్లు చెప్పారు.

సైలెంట్ కిల్లర్ కిడ్నీ వ్యాధి.. జాగ్రత్తలు తప్పనిసరి..

ఆదోని, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : కిడ్నీ వ్యాధిని పసికట్టడం అంత తేలిక కాదని, రెండు కిడ్నీలు పాడైపోయిన తర్వాతనే సింటమ్స్ కనిపిస్తాయని మేడికవర్ వైద్యుడు డాక్టర్ సిద్ధార్థ హేరూర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్కేడి కాలనీ ఒకటవ రోడ్డులో ఓ ప్రైవేట్ హాస్పటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ హెరూర్ మీడియాతో మాట్లాడుతూ ఆదోనికి ప్రతి గురువారం,ఆదివారాలలో గత రెండేళ్లుగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్యం అందిస్తున్నారని తెలిపారు. గడిచిన రెండేళ్ల నుంచి చూస్తే ఆదోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్యానికి వస్తున్నారన్నారు.కిడ్నీల పట్ల ప్రజలకు సరైన అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. గణాంకాల ప్రకారం ప్రతి 10మందిలో ఇద్దరికీ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని వెల్లడైందన్నారు.ముఖ్యంగా కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం బీపీ, షుగర్, ఒబిసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో ముప్పు పొంచి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బీపీ,షుగర్, ఒబిసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతోను, అధిక మోతాదులో ఉప్పు, మాంసాహారం వాడడం వల్ల కూడా అధికంగా కిడ్నీ వ్యాధి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మనిషి పుట్టినప్పటినుంచి ఒక్క కిడ్నీలో 10లక్షల ఖనాలు ఉంటాయని,మనిషి తుది శ్వాస విడిచే దాకా కూడా ఆ కణాలు అలాగే కొనసాగుతాయన్నారు. కిడ్నీలలో కణాలు నిర్మూలన చెందినప్పుడే కిడ్నీ వ్యాధి సంభవిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రోజు పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ వాడడం వల్ల కూడా చిడ్డ సమస్యలు తలతాయన్నారు. ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్లయితే ఎప్పటికప్పుడు కిడ్నీ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కిడ్నీ వ్యాధితో బాధపడే వ్యాధిగ్రస్తులు డయాలసిస్ లేదా కిడ్నీల మార్పిడి తప్పనిసరిగా చేయించుకోవలసి ఉంటుందన్నారు. కర్నూలు నగరంలో మెడికవర్ హాస్పిటల్లో అత్యధికమైన పరికరాలతో సుదీర్ఘ కాలం అనుభవజ్ఞులైన వైద్యుల చేత చికిత్స అందించడం జరుగుతుందన్నారు. డయాలసిస్తో బాధపడే కిడ్నీ వ్యాధిగ్రస్తులు కిడ్నీ మార్పిడి చేసుకున్నట్లయితే కొన్ని రోజులు విరామం తర్వాత ఎవరి పనులు వారు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కిడ్నీ మార్పిడికి సంబంధించి కిడ్నీ దాతలుగా కుటుంబ సభ్యులు మాత్రమే అర్హులవుతారని, మిగతా ఎవరు కూడా అర్హులు కారని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులలో కిడ్నీ దాతలు లేకపోతే జీవన్ దన్ లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, ఎవరైనా యాక్సిడెంట్‌లో బ్రెయిన్ డెడ్ అయినా వ్యక్తుల కిడ్నీలను తీసి మార్పిడి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ఉన్న వారికి నాణ్యమైన వైద్య సేవలో అందించడం జరుగుతుందని గుర్తు చేశారు.

హొళగుంద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సరస్వతి పూజ పేరుతో.. అక్రమ వసూళ్లు..!?

– పదో తరగతి ప్రతి విద్యార్థితో రూ.300 చొప్పున ముక్కుపిండి వసూలు వైనం

– వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ, జనసేన నాయకులు

హొళగుంద, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల ద్వారా సరస్వతి పూజా కార్యక్రమం పేరుతో ప్రతి విద్యార్థినుంచి రూ.300 చొప్పున వసూలు చేసిన పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకుడు, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, టీడీపీ సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్, ఎర్రిస్వామి, యువ నాయకులు తిక్కస్వామి, జనసేన హొళగుంద మండల కన్వీనర్ అశోక్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసిస్తున్న 316 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారన్నారు. అయితే వారి నుంచి ప్రధానోపాధ్యాయుడు సరస్వతి పూజ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.300 వసూలు చేశారని వారు మండి పడ్డారు. విషయం తెలుసుకున్న తాము సరస్వతి పూజా కార్యక్రమం పేరుతో వేలాది రూపాయలు వసూలు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. చదువుతున్న విద్యార్థుల్లో చాలామంది పేద విద్యార్థులు ఉన్నారని, వారు ఎక్కడి నుంచి డబ్బులు తెచ్చి ఇవ్వాలని నిలదీశారు. అసలు విద్యార్థులతో డబ్బులు వసూలు చేయాలని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. రూ.300 వసూలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమదృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయంపై హెచ్ఎంను వివరణ కోరగా... సరస్వతి పూజ పేరుతో తాము ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని సమాధానంగా చెప్పారు.

రంజాన్ వేళ ఉచిత ఓపి ఎంతో పుణ్యము

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి : రంజాన్ మాసములో ఎంతో విలువైన వైద్య పరీక్షలు ఉచితంగాచేయడానికి ముందుకు వచ్చిన డాక్టరు మహమ్మద్ రఫీ అబినందనీయుడని ఐయంఏ రాష్ట్ర మాజీ అద్యక్షులు డాక్టరు రవికృష్ణ అన్నారు. రంజాన్ మాసములో ఎంతో ఖర్చుతో కూడిన ఎముకలు, కీళ్ల వైద్యం ఓపిని ఉచితముగా అందించడానికి డాక్టరు మహమ్మద్ రఫీ ముందకురావడముతో జిసిఆర్ అసుపత్రిలో అ ఉచిత వైద్యశిబిరమును డాక్టరు రవికృష్ణ లాంచనముగా ప్రారంబించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్న వారు డాక్టరు మహమ్మద్ రఫీ ఉచితవైద్య పరీక్షలను సద్వినియోగము చేసుకోవాలని అయన అన్నారు. గురువారము నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు ఉచిత ఓపి అందించనున్నారు. ప్రతి రోజు జిసిఆర్ అసుపత్రి నందు ఉదయం 9గంటల నుండి సాయంత్రము 5గంటల వరకు ఉచిత ఓపి నిర్వహించడము జరుగుతోందని చెప్పారు. ఈకార్యక్రమంలో నంద్యాల అద్యక్షులు డాక్టరు శ్రీనివాసరావు, ఐయంఏ రాష్ట్ర సంయుక్త కార్యదంర్శి డాక్టరు పసల్‌కుమారు, రాష్ట్ర కమిటి సభ్యులు డాక్టరు మదుసూదనరెడ్డి డాక్టరు అనీల్‌కుమారు, డాక్టరు విజయబాస్కరరెడ్డి ప్రముఖ మానసిక వ్యాదినిపుణులు డాక్టరు అరీఫాబాను పాల్గొన్నారు.

ఇంజనీరింగు విద్యార్థులు సైబరు నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండండి

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తప్రతినిధి : విద్యార్థులు సైబరు నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండటముతో పాటు డ్రక్సు దూరంగా ఉండాలని అర్‌జియం ఇంజనీరింగు కాలేజి విద్యార్థులకుపాణ్యం పోలీసులు అవగామణ కల్పించారు. గురువారయు జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ అదేశాలమేరకు పాణ్యం సిఐ కిరన్‌కుమారరెడ్డి అద్వర్యంలో అర్‌జియం ఇంజనీరింగు కాలేజి నందు డ్రగ్స్ వాడకము వలన కలిగే అనర్థాలు, సైబరు క్రేమస్ ర్యాగింగ్ మహిళలపై జరిగే నేరాలపై అవగాహణ కార్యక్రమము నిర్వహించారు. డ్రగ్స్ ప్రదానముగా నేరుగా మెదడుపై ప్రభావము చూపి నాడీ వ్యవస్థనుపాడు చేస్తుందన్నారు. అలాగే శరీరములో ఉన్న రోగనిరోదక శక్తిని పూర్తిగా నాశనము చేస్తుందని చెప్పారు. అలాగే సైబరు నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

గిరిజనులకు ఉచితంగా అధార్‌కార్డులు ఇప్పించాలి

కొత్తపల్లె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః మండల పరిధిలో జీవనం సాగిస్తున్న చెంచు గిరిజనులు అధార్‌కార్డులు లేక ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు దూరం అవుతున్నాయని ఐటిడిఏ అధికారులు ప్రత్యేక దృష్టికి గిరిజనులకు ఉచితంగా అధార్‌కార్డులు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి యేసురత్నం, కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లెలో వారు మాట్లాడుతూ గిరిజనులు అధార్ నమోదు కేంద్రాల వద్దకు వెళ్లితే అక్కడ ప్రభుత్వం వసలూచేసే రుసుం చెల్లించలేక అధార్‌నమోదు కే ంద్రాల వైపు వెళ్లడం లేదని అధార్‌కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమపథకాలకు దూరమవాల్సి పరిస్థితులు ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ టీచర్లు సొంత నిధులతో కొంతమంది గిరిజన పిల్లలు ఇప్పించాలి స్న పరిస్థితి వచ్చిందన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం పనిచేయాల్సిన ఐటీడీఏ అధికారులు చెంచుల సమస్యలు పట్టించుకోవడం లేదని అరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనులందరికి అధార్‌కార్డులు ఇప్పించి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించేవిధంగా ఐటీడీఏ అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

క్రిష్ణగిరి,ఫిభ్రవరి19,ప్రభాతవార్త

మండల పరిదిలోని అమకతాడు టోల్‌ప్లాజా దగ్గర మంజీరా డాబా దగ్గర జరిగిన చోరీ కేసులో నిందుతులను అరెస్టు చేసినట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం హైదారాబాద్ సిటీ బషీర్‌బాగ్ ప్యాలెస్‌కు కాలనీకు చెందిన దామిరెడ్డి వినయ్‌కుమార్ ఇదే సిటిలో అగర్వాల్ ఆటోమోటివ్స్ కంపెనీలో మార్కెటింగ్ కలెక్షన్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈనెల 12న తన కారు(డీఎల్1సీటీ 5588) డ్రైవర్‌తో కలిసి హైదారాబాద్‌నుండి కోడుమూర్,ఎమ్మిగనూర్‌లో తమ కంపెనీకి రావాల్సిన డబ్బులు వసూలు చేసుకొని పత్తికొండ,ఆదోని,గుత్తిలో వసూలు చేసుకొని అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో మంజీరా హోటల్‌లో భోజనం చేస్తుండగా డోర్ లాక్ తీసి నగదు ఉన్న బ్యాగును చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు.పోలీసులు అన్ని రూట్లలో పరిశీలించి దొంగలను చాకచక్యంగా సి.సి కెమెరాల ఆదారాలతో పట్టుకున్నారు.చెరుకుల పాడు క్రాస్ రోడ్డు వద్ద ఏ1 నిందితుడు మంజునాథ్,ఏ2 నిందితుడు సిద్దార్థను అరెస్టు చేసి వీరి వద్దనుండి రూ3లక్షల రూపాయలను రికవరీ చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు యస్.ఐ తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం..!

– 25న ఛలో విజయవాడను జయప్రదం చేయండి – ఎస్టీయూ నాయకుల పిలుపు

ఆదోనిటౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త; ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దామని, ఈనెల 25వ తేదీన ఛలో విజయవాడను జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి.మహాదేవప్ప పిలుపునిచ్చారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో ఎస్టీయూ కౌతాళం మండల అధ్యక్షుడు పులి అంజనయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి.మహాదేవప్ప, పూర్వపు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శి ఎస్.లోక్యనాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్లకు ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి, 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు ఏచసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర శాఖల ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన గ్రాడ్యుటీని వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు చెల్లించాల్సిన 4 డీఏలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సూర్యుడు, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు బి.సుధాకర్‌బాబు, సీనియర్ నాయకులు ఎస్.ఎస్.భాస్కర్, డి.హరిదాసు, ఆదోని పట్టణ, మండలాధ్యక్ష కార్యదర్శులు ఎస్.భీమరాజు, ఎస్.గంగానాయక్, కె.లక్ష్మన్న, సి.రామకృష్ణ, పట్టణ ఆర్థిక కార్యదర్శి శుభాన్, యువ నాయకులు జయరాం, వై.బాలాంజనేయులు, సందీప్, ఇమ్రాన్, జ్యోతిమూర్తి, అవినాష్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గం రాజ్యాధికారంలో ఉంటేనే శాశ్వత పరిష్కారాలు

నందికొట్కూరు,ఫిబ్రవరి 19,ప్రభావార్త: కార్మిక వర్గం నాయకత్వానికి రాజ్యాధికారం ఉంటేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం నాగమణి తెలిపారు. గురువారం స్తానిక జైకిసాన్ పార్కులో సిఐటియు పట్టణ అధ్యక్షులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన ప్రజా సంఘాల, కార్యకర్తల సమవేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కోట్లాది మంది కష్టజీవుల శ్రమను పెట్టుబడిదారులకు పాలక ప్రభుత్వాలు దోచిపెట్టడానికి ప్రాణత్యాగలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మార్పులు చేస్తున్నారని వారు ఆరోపించారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 17 నుండి 19 తేదీలలో నంద్యాల పట్టణంలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకలు ఉస్మాన్‌బాష. మదార్‌బీ, నాగన్న, కొంగర వెంకటేశ్వర్లు,లక్ష్మన్న, గోకారి, రైతు సంఘఘం నాయకులు బెస్త రాజు, తారేష్, నాగరాజు, సాజిదాబీ,శాంతమ్మ పాల్గొన్నారు.

28 లోపు జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్లు) ఇచ్చి నమోదు చేసుకోవాలి

పత్తికొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ లోపు కార్యాలయానికి వచ్చి జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్లు) అందజేసి ఆన్‌లైన్ మీ పేరును నమోదు చేయించుకోవాలని ఉప ఖజాన అధికారి ఉమాదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మట్లాడుతు పత్తికొండ సబ్ ట్రెజరీ పరిదిలో 711 మంది పెన్సనర్లు ఉండగా ఇప్పటి వరకు 674 మంది మాత్రమే ఆన్‌లైన్ తమ పత్రాలను అప్ లోడ్ చేసుకోగా ఇంకా 37 మంది తమ పేర్లను నమోదు చేసుకోవలసి ఉందని ఆమె తెలిపారు. గత ఏడాది నవంబరు డిసెంబర్ నెలలో సమర్పించిన జీవన ప్రమాణ పత్రాలు చెల్లుఆటు కావని దీనిని పెన్సనర్లు గమనించాలన్నారు. ఈ నెల 28 లోపు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వక పోతే ఏప్రిల్ 1వ తేదీ చెల్లించిన మార్చి నెల పెన్స్‌న్లు నిలిచి పోతుందన్నారు. ఇక గడువు పొడిగించే అవకాశం లేదని కావన తప్పని సరిగా 28లోపు నమెదు చేసుకోవాలని కార్యాలయానికి రాలేని వారి కోసం మా సిబ్బంది మీ ఇళ్ళ వద్దకే వచ్చి నోమోదు చేసుకుంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 7780392128 ఫోన్‌కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

ఆస్పరి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలోనే అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఏఐటియుసి తాలుకా అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఏపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కోశాధికారి నాగమణి డిమాండ్ చేశారు. గురువారం స్తానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సిడిపిఓ మద్దమ్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్టంలో నిరుపే

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో.. ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి

– స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర, ఐగాట్ కర్మయోగి, డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః

ప్రభుత్వ ప్రాధాన్య అంశాల అమలులో ప్రజల సంతృప్తిస్థాయి పెంచేదిశగా అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పబ్లిక్ పర్సెప్షన్ స్వర్ణాం ధ్ర-స్వచ్ఛాం ధ్ర, డాక్యుమెంటేషన్ అప్లోడ్, ఐగాట్ కర్మయోగి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధశాఖలకు కేటాయించిన పారా మీటర్లలో ప్రజల సంతృప్తిశాతం తక్కువగా ఉన్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని అన్నా, క్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తు నాణ్యమైన భోజనం, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి పారా

మీటర్‌కు ప్రభుత్వం మార్కులు కేటాయించిన నేపథ్యంలో ఏ అంశంలోనే నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో 12 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 9 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో కేటాయించిన 15 పారా మీటర్లలతో మెరుగుదల తీసుకువస్తే విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ప్రత్యేక దృష్టిః

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల జీరో లిట్టర్ గవర్నెన్స్ పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతికార్యాలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి మాసానుసార నినాదాలను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాల్లో కంపోస్టు పిట్లు తవ్వడం, డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయడం వ్యర్థాలను వినియోగదాయక వస్తువులుగా మార్చే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల బస్‌స్టేషన్‌ల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఈ హెల్త్ సేవలపై దృష్టిసారించాలని సూచించారు. ఐగాట్ కర్మయోగి కోర్సులు, ఈ-డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై చర్యలు తీసుకోండి, ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫారంలో అందుబాటులో ఉన్న కోర్సులను ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈపీటీఎస్‌కు సంబంధించిన ప్రతి దస్త్రాన్ని అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్‌లలో పురోగతి సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అదేశించారు.

విద్యార్థుల సృజన పాటవాలను వెలికితీయాలి

– డీఈవో జనార్ధన్‌రెడ్డి

నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః

విద్యార్థుల్లో దాగివున్న సృజన పాటవాలను గుర్తించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వెలికితీయాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల సెయింట్ జోసఫ్ హైస్కూల్ నందు ప్రత్యేక అవసరాల పిల్లల రెండు రోజుల జిల్లాస్థాయి ఆర్ట్ మరియు కల్చరల్ పోటీల భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం ప్రార్థనతో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లా అన్ని మండలాల నుంచి ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో వారి ప్రతిభను గుర్తించి ఇక్కడికి తీసుకువచ్చిన స్కూల్ అసిస్టెంట్‌లకు, భవిత సెంటర్ ఉపాధ్యాయులైన ఐ ఈ ఆర్పీలకు అభినందనలు తెలిపారు. ప్రత్యేక అవసరాలు

గల పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక ఉపాధ్యాయులకు ఇలాంటి పిల్లలకు ఎంతో మంది ఓర్పుతో విద్య అందించడం దేవుడిచ్చిన వరం అన్నారు. సాధారణ విద్యార్థుల కంటే ప్రత్యేక అవసరాలు ఒక్కొక్కరిలో ఒక అద్భుతమైన శక్తిదాగి వుంటుందని దానిని గుర్తించి వెలికితీస్తే ఆ విద్యార్థి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమానికి ఎంవోయు మాధవిలత, బనగానపల్లె మండల విద్యాధికారి స్వరూప రాణి, సెయింట్ జోసఫ్ హెచ్ఎం న్యాయ నిర్జేతలుగా వ్యహరించారు. కార్యక్రమానికి హాజరయిన ప్రతి విదా ర్థికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఎంఈవోలు బ్రహ్మం నాయక్, శివరాం, జిల్లా ఐఈ సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి, అలెస్కో ప్రసన్నకుమార్, శ్రీనివాసులు, అయా మండలాల ఐఈఆర్టీలు, స్కూల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

మాలిక్ బాబా గుడిలో.. పూజలు

డోన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పట్టణ సమీపంలో ప్రసిద్ధిగాంచిన మాలిక్ బాబా గుడిలో గురువారం ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి భోజనం చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలిక్ బాబా గుడిలో వచ్చిన భక్తులకి ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా చాలా సంతోషకరమైన తెలిపారు ఎక్కడినుండి వచ్చిన ప్రతి ఒక్కరికి పూజ కార్యక్రమాలు చేపించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చంద్ర పల్లి లక్ష్మీనారాయణ యాదవ్ ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

సిపిఐ, ,యంఆర్‌పియస్‌కు.. గుడ్‌బై కాషాయంకు జై

నంద్యాల, పిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిది :

నంద్యాల జిల్లాలో బిజేపి పార్టి కార్యకర్తలపై చూపుతున్న ప్రేమ వారికి అండగా ఉంటున్న తీరుతో పాటు దేశంలో ప్రదానిమోడీ చేస్తున్న వివిద అబివృద్ధి పథకాలను అకర్శితులై సిపిఐకి, యంఆర్‌పియస్ గుడ్‌బై చెప్పి కాషాలయం కండువను జిల్లా బిజేపి అధ్యక్షులు అబిరుచి మదు సమక్షంలో కప్పుకున్నారు. నంద్యాల జిల్లా గురువారము సిపిఐ గిరిజన సమాఖ్యఅధ్యక్షులు నాయకుడు కాళ్లింగిరి రాముడు,యంఆర్‌పియస్ నాయకుడు పసుపుల ఎర్రన్నలు జిల్లా బిజేపి అధ్యక్షులు అబిరుచి మదు సమక్షంలో బిజేపి పార్టిలో చేరగా వారికి అబిరుచి మదు పార్టి కండువ కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈసందర్భముగా అబిరుచి మదు మాట్లాడుతూ జిల్లాఓ బిజేపి బలోపేతము అవుతోందని అన్ని వర్గాల ప్రజలు ఉవత మహిళలు పార్టి వైపు అకర్శితులు అవుతున్నారని చెప్పారు. రాబోవు, రో.జుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని వెల్లడించారు. కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ పార్టి అదేశాల మేరకు గ్రామ స్థాయిలో పార్టి విస్తరణకు కృషి చేస్తామన్నారు.

తెర్నెకల్‌లో చోరీ..

– 4 తులాల బంగారు గొలుసు చోరీ

దేవకొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త;

మండలంలోని తెర్నెకల్ గ్రామంలో గురువారం చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.... గ్రామానికి చెందిన రంగారెడ్డి భార్య సువర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వారికి ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ దగ్గర ఉండగా మోటార్ సైకిల్‌పై ఇద్దరు గుర్తు తెలియని దుండడగులు మాస్కు ధరించి ఆమె మెడలోని 4 తులాల బంగారు గొలుసు లాక్కొని ఉడాయించారు. బాధితా కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు.... స్థానిక సీఐ వేణుగోపాల్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును బాధితా మహిళను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దుండగుల కోసం పోలీసు సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రూ.50 లక్షలతో అసుపత్రి అభివృద్ధి పనులు

చాగలమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

పట్టణంలోని ప్రభత్వ వైద్యశాలలో పబ్లిక్ హెల్త్ బ్లాక్ యూనిట్ భవన నిర్మాణాలను చేపట్టినట్లు రహదారులు అండ్ భవనాల శాఖ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో భవన నిర్మాణ పనులకు ఆయన మార్కింగ్ ఇచ్చారు. అనంరతం ఆయన మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ బ్లాక్ యూనిట్ భవన నిర్మాణం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఈనిధులతో పబ్లిక్ హెల్త్ ల్యాబ్, హెల్త్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ డేటా సెంటర్ భవనం నిర్మిస్తున్నామన్నారు. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. ఈకార్య క్రమంలో వైద్యులు ఇమ్రాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఖాజా పీర్, శ్రీదర్, ఫార్మసిస్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సామ్రాజ్య స్థాపకులు ఛత్రపతి శివాజీ మహారాజ్

– జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించిన.. పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు

మంత్రాలయం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త;

సామ్రాజ్య స్థాపకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మంత్రలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అన్నారు. గురువారం మంత్రాలయం ఆరేకటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ముఖ ద్వారం ముందు నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు అక్కడి నుంచి సంతమార్కెట్‌లో ఏర్పాటు చేసిన సభావేదిక వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పూర్తి పేరు శివాజీ భోంస్లే. ఆయన 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని శివనేరికోటలో జన్మించారు. ఆయన తండ్రి పేరు శాహాజీ భోంస్లే, తల్లి పేరు జీజాభాయి, జీజాబాయి చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మం, న్యాయం, ధర్మం, ధైర్యం గురించి మంచి బోధనలు చేశారు. ఆమె ప్రేరణతోనే శివాజీ గొప్ప నాయకుడిగా ఎదిగారు. శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే యుద్ధ విద్యలు నేర్చుకుని తన తెలివి, ధైర్యంతో అనేక కోటలను స్వాధీనం చేసుకున్నార

న్నారు. ఆయన మొఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడి స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప రాజు అని, ఆయన పరిపాలనలో ప్రజల సంక్షేమం, స్త్రీలు గౌరవం, సమానత్వం ఎంతో ముఖ్యంగా భావించారు. 1674లో రాయగడ్ కోటలో ఆయన ఛత్రపతిగా పట్టాభిషేకం జరిగిందన్నారు. ఇది భారత చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని, శివాజీ మహారాజ్ మనకు నేర్పిన ముఖ్యమైన విలువలు ధైర్యం, దేశభక్తి, నాయకత్వం, నిజాయితీ, ఆత్మ విశ్వాసం అని తెలిపారు. శివాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు ఆరేకటిక సంఘం గౌరవాధ్యక్షులు ధర్మోజీరావు, గౌరవ సలహాదారు చౌడోజీరావు, అధ్యక్షులు వీర ప్రసాద్‌రావు, కోశాధికారి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఖాసీంజీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఆరేకటిక సంఘం గౌరవాధ్యక్షులు నరసింహారావు, గౌరవ సలహాదారులు సోమోజీరావు, అధ్యక్షులు రానోజీరావు, ఉపాధ్యక్షులు భీమోజీరావు, బర్మోజీ రావు, ప్రధాన కార్యదర్శి బందోజీరావు, జాయింట్ సెక్రటరీ హుసెంజీరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ, కోశాధికారి ఖాసీంరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హుసేని, రవిరావు తదితర ఆరేకటిక సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముందుగా.. అహోబిలంలో మాక్‌డ్రిల్

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో వుంచుకొని ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పోలీసులు, రెవిన్యూ, అగ్నిమాపక, వైద్యవిభాలు, ఆలయ సిబ్బంది భక్తులతో సమగ్ర అత్యవసరసామార్థ్య నిర్మాణ సెషన్ గురువారం నిర్వహించారు. ముందుగా అగ్నిప్రమాదలు తొక్కిసలాట పరిస్థితులు, వ్యక్తిగత భద్రత ముప్పులు వంటి వివిధ అత్యవసర పరిస్థితులను అనుకరించారు. ఏదైనా ఉహించని సంఘటన సమయంలో సమన్వయంతో సమర్థవంతమైన ప్రతిస్పదనను నిర్ధారించడానికి ప్రతివిభాగం యొక్క పాత్రల బాధ్యతలు స్పష్టంగా వివరించారు. అప్రమత్తత అంతర్‌విభాగ సమన్వయం వేగవంతమైన ప్రతిస్పదన విధనాలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణి స్త్రీల పిల్లలకు ప్రాధాన్యత రిస్క్ ప్రోటోకాల్‌ను హైలెట్ చేశారు. వైద్యబృందాలు ప్రథమ చికిత్స విధానాలను ప్రదర్శించారు. అలాగే ప్రాణాలు కాపాడడానికి బాధితులకు తక్షణ చికిత్స కోసం సమీపంలోని

ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించడానికి ఏర్పాట్లు వివరించారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు ముందస్తుసంసిద్ధతను నిర్ధారిస్తు ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ బృందం మాక్ డ్రిల్‌లో భాగంగా రెస్క్యూ అపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించారు. విపత్తు, నిర్వాణ సామార్థ్యలను బలోపేతం చేయడం అహోబిల ఆలయాన్ని సందర్శించి భక్తుల భద్రతే మాక్ డ్రిల్ యొక్క లక్ష్యమని డిఎస్పీ ప్రమోద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మార్వో జ్యోతి రత్నకుమార్, రూరల్ సిఐ బివి రమణ, పట్టణ సిఐ ఎం యుగంధర్, ఆళ్లగడ్డ సబ్ డివజన్ ఎస్ఐలు, అహోబిల ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తులో మానవత్వం మరిచి.. భార్యకు నిప్పు పెట్టిన భర్త

– పరిస్థితి విషమించడంతో కర్నూలు ఆస్పత్రికి తరలింపు

నందికొట్కూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:

మత్తులో మానవత్వం మరిచి కట్టుకున్న భార్యకు నిప్పు పెట్టడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలలో వెళితే గురువారం నందికొట్కూరు పట్టణంలో కోట స్కూల్ సమీపంలో (మద్దిగట్ల రోడ్డు) మల్లికార్జున, కళ్యాణి అనే దంపతులు నివాసం ఉంటున్నారు. తెలంగాణ రాష్టంలోని గద్వాల ప్రాంతానికి చెందిన కళ్యాణిని నందికొట్కూరు మల్లికార్జునతో ఏడేళ్ళ క్రితం వివాహం

జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. నిత్యం తాగుడుకు అలవాటు పడిన మల్లికార్జున గురువారం కుటుంబంలో జరిగే శుభకార్యం ఏర్పాట్లు చేస్తుండగా మద్యం సేవించి వచ్చి భార్యతో ఘర్షణ పడి ఆమెపై పెట్రోలు పోసి నిప్పటించడంతో ఆమె కేకలకు భంధువులు, చుట్టు ప్రక్కల వారు గమనించి వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఆమెను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం..!

: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తాదులకు మెరుగైన సేవలు
: రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ
: ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో బ్రహ్మోత్సవాలు విజయవంతం
: వెంకటాపురం నుంచి శ్రీశైలం వెళ్లే పాదయాత్రలకు సేవలు అభినందనీయం
: ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్

ఆత్మకూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్తః

శ్రీశైలంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించు కునేందుకు ఇతర తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల్లో భక్తాదులు తరలివచ్చి తమ మొక్కలు చెల్లించి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు శ్రీశైలంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ పర్యవేక్షణలో ఆత్మకూరు డి.ఎస్.పి. ఆర్ రామాంజి నాయక్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చొరవ తీసుకొని శ్రీశైలం వచ్చే భక్తులకు పాదయాత్రికలకు పోలీస్ సేవలు విస్తృతంగా కొనసాగించడం బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగించడంపై ప్రత్యేక కథనం...

రాష్ట్రంలో నలుమూలల నుంచి శ్రీశైలం భక్తాదులు అధిక సంఖ్యలో తరలి రావడం విషయాన్ని జిల్లా పోలీసులు

ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో వెంకటాపురం గ్రామం నుంచి అడవి మార్గంలో దాదాపు 45 కి..మీటర్లు గా పాదయాత్రగా తరలి వెళ్లి లక్షలాది మంది భక్తాదులు శ్రీశైలం లో మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొందారు భక్తాదులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు ప్రస్తుతం వారం రోజులపాటు జిల్లా ఎస్పీ, రాయలసీమ డి ఐ జి, ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ పర్యవేక్షణలో శాంతి భద్రతలపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. భక్తులకు ప్రత్యేక దర్శనం కోసం క్యూలైన్లు ట్రాఫిక్ నియంత్రణ. భక్తులకు పోలీస్ సేవల్ని అందించారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత ప్రస్తుతం ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలంలో జరిగే ఏర్పాట్లపై పోలీస్ శాఖ మరింత కీలకంగా ప్రణాళికలు సిద్ధం.పోలీసు ఉన్నతాధి కారు లకు ప్రజలకు భక్తాదులకు పోలీస్ సిబ్బందికి ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

వార్తా ప్రభావం

నిందితునిపై హత్యతో పాటు వరకట్న, వేధింపులపై.. కేసు

– భర్త, తల్లిపై కేసులు నమోదు చేశాం
– ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదు
– నిందితులను కఠినంగా శిక్షిస్తాం
– మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు

మంత్రాలయం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త;

మంత్రాలయం పట్టణం రామచంద్రనగర్‌కు చెందిన చాకలి సంధ్య మృతిచెందిన సంఘటనలో భర్త సురేంద్ర, అత్త జయమ్మలపై హత్యతో పాటు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు గురువారం తెలిపారు. ప్రభాతవార్తలో ప్రచురించిన మహిళది హత్యా.. ఆత్మహత్యా... అనే వార్త ప్రచురించిన నేపథ్యంలో సీఐ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏప్రిల్ 2021లో సురేంద్ర, బళ్లారికి చెందిన సంధ్యతో వివాహం జరిగిందన్నారు. అనంతరం భర్త, అత్త సంధ్యను శారీరకంగా, మానసికంగా, అదనపు కట్నం కొరకు వేధించారన్నారు. ఈనెల 15వ తేదీన సంధ్య అనుమానస్పదంగా మృతి చెందినట్లు సమాచారం రావడంతో వివరాలు సేకరించామన్నారు. మృతురాలి సొంత ఊరు బళ్లారి కావడంతో బళ్లారి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. భర్త, అత్తయ్యల వేధింపులతో హత్య చేసినట్లు తెలియడంతో ఇద్దరిపై హత్య, అదనపు కట్నం వేధింపుల కేసు నమోదు చేశామన్నారు. ఇలాంటి కేసుల్లో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో నిందితులిద్దరిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

ప్యాపిలి ఫిబ్రవరి19 ప్రభాతవార్త:

టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు.ప్యాపిలి పట్టణంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 30లక్షల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన బటర్ ఫ్లై, ఎల్ఈడి లైట్లను గురువారం ఎమ్మెల్యే కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రాత్రిపూట ఇబ్బందులకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గుట్టలపల్లిలో కొన్నేళ్లుగా నీటి ఎద్దడి, సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే నీటి సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. వంకమెట్టుపల్లి పెన్నా సిమెంట్ వారితో మాట్లాడి మినరల్ వాటర్ ట్యాంక్ అందించామని తెలిపారు.. వివరించారు. సిఎస్ఆర్ పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకారించాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ఈడి బల్బులు ఏర్పాటు వల్ల పట్టణం కాంతివంతంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా పీరా, రాజా నారాయణ మూర్తి, టి.శ్రీనివాసులు, బత్తుల రమేష్ రెడ్డి, సుదర్శన్,కొంగనపల్లి మధు, ఎస్ కే.వలీ, పుల్లయ్య, మాధవరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

ప్యాపిలి ఫిబ్రవరి19 ప్రభాతవార్త:

చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని గురువారం మెయిన్ బజార్లో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట వెంకటేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వైకాపా నాయకుడు కోలుకోలేక మృతి

– ఆ కుటుంబానికి అండగా ఉంటానన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :

మండల పరిధిలోని గోవర్ధనగిరికి చెందిన వైకాపా నాయకుడు దళవాయి ఈశ్వరయ్య(53)ఈనెల16న డోన్ రైల్వేగేట్ల వద్ద వెల్దుర్తి పట్టణానికి వస్తున్న సమయంలో కారు ఢీకొనగా తీవ్రగాయాలతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి కోమాలోకి వెళ్లి కోలుకోలేక గురువారం మృతిచెందాడు.అతనికి వైద్యసేవలు అందుతున్న తరుణంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సైతం వెళ్లి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి వైద్యులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.ఇలా కోలుకోలేక మరణించిన వైకాపా నాయకుని కుటుంబసభ్యులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మృతునికి భార్య లక్ష్మీనారాయణమ్మ,కుమారుడు శివ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబసభ్యులు మృతుని నేత్రాలను వైద్యుల సూచన మేరకు దానం చేశారు.గ్రామనాయకులు వైకాపా నాయకుని అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.